# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 30 నవంబరు, 2025 | పేజీలు : 08


## పురుగుల మందు తాగి కౌలు రైతు ఆత్మహత్య



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఆర్థిక ఇబ్బందులు తాళలేక కౌలు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఆంధ్రతండాలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాలోతు రమేష్ (39) తనకు 9 గుంటల వ్యవసాయ భూమి ఉంది. దీనికి తోడు నర్మెట మండల కేంద్రానికి చెందిన మత్త రవి వద్ద 4 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని పత్తి సాగు చేయగా ఇటీవల కురిసిన వర్షం కారణంగా పత్తి దిగుబడి రాకపోవడంతో రూ.10లక్షల అప్పు అయింది. ఆరోగ్యం సహకరించకపోవడంతో అప్పు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తండ్రి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు.

# ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

కలెక్టర్ రాహుల్ శర్మ




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో స్టేజ్2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముఖ్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో లాజిస్టిక్స్, మాన్‌పవర్ వినియోగం, నామినేషన్ స్వీకరణ నుండి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే దశ నుండి గెలుపొందిన అభ్యర్థుల జాబితా ప్రకటన వరకు నిర్వర్తించే ప్రతి పని అత్యంత బాధ్యతాయుతమైందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగించేందుకు స్టేజ్2 అధికారులు పర్యవేక్షణ, సమన్వయం, భద్రత, పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, తిరిగి స్వీకరణ వంటి ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ప్రతి పంచాయతీకి అవసరమైన స్టేజ్2 సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. తదుపరి మాస్టర్ ట్రైనర్లు కూసనపు కిరణ్‌కుమార్, రాజేంద్రప్రసాద్ స్టేజ్2 అధికారుల విధులు, బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఎంపీడీవోలు, స్టేజ్2 అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి గంగపురం కిషన్ రెడ్డి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి ఆలయ ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్‌రావు, నార్ల సుగుణ, జారతి వెంకటేశ్వర్లు, బింగి సతీష్, అనంతుల శ్రీనివాస్, మూగ శ్రీనివాస్ రావు, తొనుపునూరి వీరన్న, కార్య నిర్వహణాధికారి రామల సునీత, భద్రకాళి శేషు, వేద విద్యార్థులు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గోశాలలో గోవులకు గోగ్రాసం పెట్టి ఆది శంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం అమ్మవారికి ప్రదక్షిణ చేసి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం దేవాలయ మహా మండపంలో అర్చకులు, వేద పండితులు కిషన్ రెడ్డికి మహదాశీర్వచనం నిర్వహించి శేష వస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తలు వరంగల్, కాజీపేట్ రైల్వే స్టేషన్‌లో అమ్మవారి చిత్రపటం ఏర్పాటు చేయుటకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రావు పద్మ, గంట రవికుమార్, డాక్టర్ కాళీ ప్రసాద్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, ఆరూరి రమేష్, మార్తినేని ధర్మారావు, ప్రొఫెసర్ సీతారాంనాయక్, తదితరులు ఉన్నారు.

# రెండో విడత నామినేషన్లకు ఏర్పాట్లు

లెక్టర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/హనుమకొండ:** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం నుండి మొదలవుతుందని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సంబంధిత మండలాల ఎంపీడీవోలు, అధికారులు పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.
శనివారం హనుమకొండ కలెక్టరేట్ నుండి రెండో విడతలో నామినేషన్లు ఈ నెల 30 నుండి డిసెంబర్ 2 తేదీ వరకు స్వీకరించనున్న ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, పరకాల మండలాల ఎంపీడీవోలు, నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండో విడత నామినేషన్ల ప్రక్రియ నేటి (ఆదివారం) నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎంపీడీవోల వద్ద నుండి నామినేషన్ల సామగ్రిని రిటర్నింగ్ అధికారులు వెంటనే తీసుకోవాలన్నారు. నామినేషన్ల సామగ్రి ని తనిఖీ చేసుకోవాలని సూచించారు. క్లస్టర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో విద్యుత్తు సౌకర్యం ఉండాలని, కార్యాలయంలో పరిశుభ్రత బాగుండేలా చూసుకోవాలన్నారు. హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ చేయడంలో ఆలస్యం జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఎంసీసి నిబంధనలు పాటించాలని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు తనిఖీలు చేయాలన్నారు. ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. కాగా రెండవ విడతలో ఆదివారం నుండి నామినేషన్ల స్వీకరణ జరిగే ధర్మసాగర్ మండలంలో 19 గ్రామ పంచాయతీలు, 186 వార్డులు, 186 పోలింగ్ కేంద్రాలు, హసన్ పర్తి మండలంలో 15 గ్రామ పంచాయతీలు, 138 వార్డు స్థానాలు, 138 పోలింగ్ కేంద్రాలు, ఐనవోలు మండలంలో 17 గ్రామపంచాయతీలు, 170 వార్డులు, 170 పోలింగ్ కేంద్రాలు, వేలేరు మండలంలో 12 గ్రామ పంచాయతీలు, 106 వార్డులు, 106 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అదేవిధంగా పరకాల మండలంలో 10 గ్రామపంచాయతీలు, 94 వార్డులు, 94 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

# సిఎం సభ ఏర్పాట్ల స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్ లో దామెర చెరువుకు ఎదురుగా ఉన్న జిల్లా మెడికల్ కాలేజీ ఎదురుగా డిసెంబర్ 5వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభ నిర్వహించే స్థలాన్ని , హెలిపాడ్ ల్యాండిగ్ స్థలాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరిశీలించారు. ఈకార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పస్రా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ ధాఖలు



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలంలోని పసర గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా భూక్య సుమలతను మంత్రి సీతక్క అధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల ఆశోక్ సూచనలతో మండల పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ సమక్షంలో పస్రా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా భూక్య సుమలత నామినేషన్ వేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కమీటీ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి మాట్లాడుతూ పసర కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన భూక్య సుమలత అత్యధిక మెజీర్టీతో సర్పంచ్ గా గెలిపించాలని మంత్రివర్యులు అదేశానుసారం మండల గ్రామ కమీటి ప్రకటించిందని తెలిపారు సీతక్క ఆదేశానుసారం సుమలతక్క కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేసి గెలిపించుకోవాలని కోరారు ఈ నామినేషన్ వేసే కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పైడాకుల ఆశోక్ పిఎసిఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి పసర గ్రామ కమిటీ మండ కమిటీ జిల్లా కమిటీ పాల్లొన్నట్టు తెలిపారు.

# స్వాతంత్ర్య పోరాటానికి సరితూగినదే కెసిఆర్ దీక్షా దివస్

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** 2009 నవంబర్ 29 న కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటున్నానని నవంబర్ 21వ తేదీన ఉద్యోగ గర్జనలో ( సిద్దిపేట ) ప్రకటించి దీక్షకు ఉపక్రమించే కార్యక్రమం లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి కెసిఆర్‌ను అక్రమ అరెస్టుకు పూనుకున్నారని ఈ దీక్ష దివస్ ఉద్దేశం తెలంగాణ రాష్ట్ర సాధన మాత్రమేనని బిఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ మాజీ ఎంపి మాలోతు కవిత అన్నారు. దీక్ష దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నాడు తెలంగాణ మలిదశ ఉద్యమంలో దీక్ష చేపట్టి తెలంగాణ సాధించిన కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటి దీక్ష దివాస్ ఆంధ్ర వలస ఆదిపత్య అంతానికి సమరశంకంగా మారిందని, కెసిఆర్ ప్రారంభించిన దీక్ష ఆనాటి పది జిల్లాల తెలంగాణ ప్రజలను ఉద్యమ కార్యోన్ముఖులను చేసిందన్నారు. యావత్ తెలంగాణ సమాజం లో స్వరాష్ట్ర కాంక్షను రగిలించి నిస్తేజంలో పడి ఉన్న ఆశను, స్వప్నాన్ని నిజం చేయడానికి ఊపిరిపోసి ఉత్తేజాన్నిచ్చిందని, ప్రజలు కదిలించడానికి , ప్రజల ఆలోచన పరవళ్ళు తొక్కటానికి, తెలంగాణ స్వరాష్ట్ర ఆశ శ్వాసగా మారటానికి ఊతమిచ్చిందని తెలిపారు. ప్రతి ఇల్లు, ప్రతి గొంతు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు నినదించిందని, అహింస పద్ధతిలో జరిగిన స్వాతంత్ర పోరాటానికి సరితూగిన మరో పోరాటమే దీక్షా దివస్ అని మాలోత్ కవిత అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రెడ్యా నాయక్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ బిందు, మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, కుడితి మహేందర్ రెడ్డి, కెవిఎస్ఎన్ రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, మహబూబ్ పాషా, యాకుబ్ రెడ్డి, ఎండి ఫరీద్,, బాణోత్ రవి కుమార్, మర్నేని రఘు,అసిఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన విత్తనచట్టం 2005పై అవగాహన

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన విత్తనచట్టం 2005పై రైతులకు, విత్తన డీలర్లకు మండల వ్యవసాయాధికారి ముంజ మహేష్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొత్త చట్టంలో చేయాల్సిన మార్పుల గురించి రైతుల, డీలర్ల నుండి అభిప్రాయాలను కూడా సేకరించారు. అంతేకాకుండా కొత్త చట్టంలో తెస్తున్న మంచి మార్పులను చెయ్యాల్సిన అంశాలను వివరించారు. విత్తనంపై రైతుల హక్కుకు గుర్తింపు, రైతులు విత్తనాలను పండించవచ్చు, వాడుకోవచ్చు, రైతులకు అమ్ముకోవచ్చు, ఈ అంశాలకు ఈ చట్టం వర్తించదని, అన్ని రకాల విత్తనాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, కేంద్ర ప్రభుత్వం నిర్వహించే విత్తనాల రిజిస్టర్‌లో నమోదైన విత్తనాలను విక్రయించాలన్నారు. విత్తనాల ప్రమాణాలను ప్రభుత్వం నిర్ణయిస్తుందని, ఆ ప్రమాణాలను పాటించిన విత్తనాలను అమ్మాలన్నారు. విత్తనాలను ఉత్పత్తి చేసే వారు, డీలర్లు, సరఫరాదారులు, నర్సరీ నిర్వాహకులు లైసెన్స్ తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలన్నారు. విత్తనాల ప్యాకెట్‌పై క్యూఆర్ కోడ్, ధర, నాణ్యతా ప్రమాణాలను తప్పకుండా పేర్కొనాలన్నారు. నకిలీ విత్తనాలు, నాణ్యతలేని విత్తనాలు అమ్మిన, చట్టం నిర్ధేశించిన నియమాలు పాటించకున్నా పదివేల నుండి మూడు లక్షల రూపాయల జరిమానా, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించవచ్చునన్నారు. అధికారులు అన్ని కేంద్రం చేతిలో ఉంటాయని, రాష్ట్రాల అధికారాలు పరిమితమని, అత్యవసర పరిస్థితులలో తప్ప విత్తనాల ధరలను నిర్ణయించే అధికారం ప్రభుత్వాలకు లేదన్నారు. నకిలీ విత్తనాలు, నాణ్యత లేని విత్తనాల వలన రైతులకు నష్టం జరిగితే నష్టపరిహారం ఇచ్చే నియమాలు పాత చట్టంలో లేవన్నారు. సాంప్రదాయ విత్తనాల రక్షణ కోసం నియమాలు లేవని, విదేశాలలో ఉత్పత్తి చేసిన విత్తనాలను మన దేశంలో విక్రయించడానికి అనుమతి, విత్తనాలను సాగు చేసే రైతులకు రక్షణలు లేవన్నారు. విత్తనోత్పత్తి గురించి అంశాలను కొత్త చట్టంలో అవకాశం కల్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణి, మండల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో వ్యాక్సిన్ డ్రైవ్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** హన్మకొండ నగరంలోని ప్రముఖ వాగ్ధేవి విద్యాసంస్థల వాగ్దేవి కాలేజ్ ఫార్మసీ ఆధ్వర్యంలో అవేర్‌నెస్ ఆన్ హెచ్‌పివి వ్యాక్సిన్ అండ్ వ్యాక్సిన్ డ్రైవ్‌ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కె శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వాగ్ధేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసి అధ్యక్షతన ప్రముఖ డాక్టర్ సుమిత్ర తిప్పని, ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, ఆరేపల్లి, వరంగల్ రిసోర్స్ పర్సన్‌గా హాజరై విద్యార్థులు వివిధ రకాల బ్యానర్లు, అందులో సర్వైకల్ క్యాన్సర్, హెచ్‌పివి వ్యాక్సిన్ విద్యార్థులలో ఎందుకు అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటుందో ఎంతో విపులంగా వివరించారు. హ్యూమన్ పాపిల్లోమా వైరస్ యొక్క లక్షణాలను దానిని అరికట్టడంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను, ఈహెచ్‌పివి వ్యాక్సిన్ ఆడపిల్లలు 9 నుండి 14 సంవత్సరాల వయస్సు గల వారు తీసుకోవడం వలన కలిగే లాభాలు తల్లిదండ్రుల బాధ్యత వివరించి వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఫ్యాకల్టీ మెంబర్స్ యొక్క ఆడపిల్లలకు వ్యాక్సిన్ అందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఫార్మాడీ విభాగాధిపతి డాక్టర్ బిఎస్ శరవణభవ, ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ ఇ వెంకటేశ్వర్లును వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ఎస్ పావని, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ పి గిరిజ, డాక్టర్ ఎం మాధవి, ఎం సుమలత, శృతి, డాక్టర్ స్నేహప్రియ, డాక్టర్ మేఘన, ఇతర విభాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులను, ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఆరేపల్లి వరంగల్‌లో సేవలందిస్తున్న బ్రహ్మణి, తేజస్వీ, ఇతర సిబ్బందిని డాక్టర్ కె శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్, వాగ్ధేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, వాగ్ధేవి విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ సిహెచ్ దేవేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సిహెచ్ వాహినీదేవిలు అభినందించారు.



# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపురం మండలం రాగంపేట గ్రామంలోని 15 కుటుంబాలు వివిధ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు, నూతన సర్పంచ్ అభ్యర్థి ఎలగందుల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నూనె నరసయ్య, కొయ్యడి ఉప్పలయ్య, కొయ్యడి వినోద్, నాలం యాకయ్య, జక్కుల అశోక్, బొమ్మరబోయిన అశోక్, నాలం వెంకన్న, నాలం శ్రీను, నాలం పెద్ద రాజు, కుందనపెల్లి కృష్ణ, కత్తి స్వామి, కొయ్యడి శ్రీను, కత్తుల స్వామి, వుండి మహేష్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్ద సముద్రం లాంటిదని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు. తన గెలుపు కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కావటి రమేష్, మాజీ ఉప సర్పంచ్ మీసం రవీందర్, ఉపాధ్యక్షులు కృష్ణయ్య, యూత్ అధ్యక్షులు డి ప్రవీణ్, మామిడాల ప్రసాద్, పల్లెపాటి సీతారాములు, వడ్డే మల్లయ్య, బొమ్మరబోయిన మహేష్, బొమ్మరబోయిన ప్రవీణ్, కుందనపల్లి జానయ్య, వెంకటేష్, పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పతకాలు సాధించిన కివి విద్యార్థులు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు బంగారు, వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కివి పబ్లిక్ హైస్కూల్ ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి మాట్లాడుతూ ఈ నెల అమర్చంద్ కళ్యాణ మండపం, పెద్దపల్లిలో బిఎం ఆర్ కరాటే, సెల్ఫ్ డిఫెన్స్ అకాడమి, తెలంగాణ, పెద్దపల్లి బ్రాంచ్ వారు 4వ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్...2025 పోటీలను నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలకు గాను 15 జిల్లాల నుండి 500 మంది హాజరయ్యారని, ఇందులో వరంగల్ జిల్లా కివి పబ్లిక్ హైస్కూల్, కరీమాబాద్ విద్యార్థిని, విద్యార్థులకు కటాన్, కుమిటి విభాగాలలో బంగారు, వెండి పథకాలు సాధించారు. వీరిలో జే లలిత్, ఎస్ సాత్విక్, ఎండి సోనమ్, ఎస్ వరుణ్, ఈ హిమతేజశ్రీలు బంగారు పతకాలు, ఎం యెజిత్, ఏ ఇసాకు, ఆర్ దీక్షితలు వెండి పథకాలు సాధించారు. వీరిని కివి పబ్లిక్ హైస్కూల్, కరీమబాద్ ప్రిన్సిపాస్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్‌లు కోచ్‌లు బండారి సంతోష్, యూ రణదీప్, జి వైష్ణవిలు అభినందించారు.




# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చేపిస్తా

**ప్రజాపక్షం/గూడూరు:** దామరవంచ గ్రామ ప్రజలు తనకు అవకాశం ఇస్తే కాంగ్రెస్ తరపున గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి భూక్యపద్మ బద్రునాయక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ గ్రామసర్పంచ్ స్థానానికి భూక్య పద్మ బద్రునాయక్ కాంగ్రెస్ పార్టీ తరుపున నామినేషన్ వేశారు.ఈసందర్భంగా అమె మాట్లాడుతూ దామరవంచ ప్రజలు తనకు అవకాశం ఇస్తే సేవ చేస్తానని ప్రజలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు.గతంలో దామరవంచ ప్రజలకు ఎన్నో సాంఘిక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఎంతో మందికి తమకు తోచినంత సహాయాన్ని అందించామని ప్రజలు అవకాశం ఇస్తే మరింత చేసేందుకు మీ ముందుకు వస్తున్నామని దీవించి సర్పంచగా గెలిపించాలని అమె కోరురున్నారు.

# ముగిసిన నామినేషన్ ప్రక్రియ

**కేసముద్రం/ప్రజాపక్షం:** మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు రెండు రోజులుగా కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియ శనివారంతో ముగిసింది. మొదటి విడత గ్రామ పంచాయితి ఎన్నికలకు షెడ్యూల్ ప్రకారం మూడు రోజులు నిర్ధేశించగా మొదటి రెండు రోజులు నామినేషన్ లు నెమ్మదిగా కొనసాగాయి. చివరిదైన మూడవ రోజు అధిక సంఖ్యలో అభ్యర్థులు సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ వేయుటకు పోటీ పడ్డారు. నామినేషన్ లకు నవంబర్ 29 సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉండగా పోటీ చేసే అభ్యర్థులు సమయం దాటినా ఇంకా నామినేషన్ కేంద్రాల్లో వేచి ఉన్నారు. నామినేషన్ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భూపతిపేట చెకపోస్ట్‌ను సందర్శించిన మహబూబాబాద్ జిల్లా ఎస్‌పి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లాలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాగేందుకు జిల్లా పోలీసులు అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తిచేసినట్టు జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. ఎన్నికల సమయంలో జరిగే అక్రమ రవాణా, నగదు పంపిణీ, మద్యం సరఫరా వంటి చట్టవిరుద్ధ చర్యలను అరికట్టేందుకు జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. చెక్ పోస్టుల వద్ద 24 గంటలు పోలీస్ సిబ్బంది డ్యూటీలో ఉంటూ, వాహనాలు, వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తారని, చట్టాన్ని ఉల్లంఘించే ప్రయత్నాలను ముందుగానే నిరోధించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసారని ఎస్‌పి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే 100కు కానీ సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ ఓటర్లకు, స్థానికులకు సూచించారు.

# ఎన్నికల నిబంధనల ప్రకారం వ్యయ ప్రణాళికలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రభుత్వ నిబంధనలు ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం ఎన్నికల వ్యయ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలనిన్నారు,శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మాస్టర్ ట్రేనర్స్ రామయ్య, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్‌లతో కలిసి ఆయన ఖర్చుల ప్రణాళికపై శిక్షణ తరగతులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సహాయ వ్యయ అధికారులు, అకౌంటింగ్ టీం, వివిటి, విఎస్టి, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఆ పరిధిలోపే అభ్యర్థుల ఖర్చుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు,

# రవీందర్ సేవలు ప్రశంసనీయం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్:** వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శంభునిపేటలో స్కూల్ అసిస్టెంట్ హిందీ పండిట్ గా విధులు నిర్వర్తిస్తున్న జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండా రవీందర్ సేవలు ప్రశంసనీయమని ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, ఉపేందర్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, శ్రీకాంత్,బిసిటియు వరంగల్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి కొనియాడారు. ఉద్యోగ విరమణ సందర్భంగా ఆ పాఠశాలలో బండ రవీందర్ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 33 ఏళ్లుగా పేద విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షర్ఫోద్దిన్, నాగరాజు, ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

ప్రజాపక్షం/వర్ధన్నపేట: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. శనివారం వర్ధన్నపేటలోని ఇల్లంద,దమ్మపేట, రామవరం,దివిటిపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గ్రామా సమగ్ర అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్య అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

**గ్రామపంచాయితీలు ఏకగ్రీవం**

ప్రజా స్వామ్యానికి చిరునామ గ్రామ పంచాయితీల ఏకగ్రీవం మని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. ఈ సందర్భాంగా మాట్లాడుతూ వర్ధన్నపేట మండలంలోని చందు తండా సర్పంచ్ గా అభ్యర్థి భూక్యా నీలరవీ, రామోజీ కుమ్మరి గూడెం తండా కాగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భూక్యా సుశీల శంకర్ లను కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా కైవశం చేసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయితీలు ఏకగ్రీవంగా కావడం అనేది ఐక్యతకు ప్రజల నమ్మకానికి నిదర్శనం మన్నారు. కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థిలను గెలిపించాలన్నారు.

## బిసిలను కాంగ్రెస్ మోసం చేసింది



ప్రజాపక్షం/సంగెం: బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం సంగెం మండలం పల్లారుగూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్‌కు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. బీసీలను కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా 420 హామీలుగా మారిపోయాయి. దొంగ హామీలతో ప్రజలను దారి తప్పించిన కాంగ్రెస్ పాలనలో బీసీలకు న్యాయం జరగలేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తామని 17 శాతం మాత్రమే అమలుచేయాలన్నారు. బీసీలంతా ఐక్యంగా నిలబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో గుగులోతు సమ్ములు, సరోజనలతోపాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నిరాహార దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది

ప్రజాపక్షం/పాలకుర్తి: మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంకోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడంతోనే రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం కేసీఆర్ దీక్ష దివస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ కృషి చేశారన్నారు. తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల నామినేషన్ కేంద్రాల పరిశీలన



ప్రజాపక్షం/వేలేరు: వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల రెండో విడుత నామినేషన్ల దాఖలు కేంద్రాలను వేలేరు ఎస్ఐ ఎ సురేష్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ సిఐ శ్రీధర్ పర్యవేక్షించారు,ఈసందర్భంగా ఎసై మాట్లాడుతూ మండలంలో నాలుగు గ్రామాలు సోడశపల్లి,మల్లికుదుర్ల,పీచర,వేలేరు సమస్యాత్మకంగా ఉన్నాయనే ఉద్దేశంతో పోలీస్ సిబ్బందితో పర్యవేక్షించడం జరిగిందని గ్రామాలలో ఎవ్వరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరమైన తగుచర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు.

**గ్రామాలలోనే నామినేషన్ దరఖాస్తులు స్వీకరణ: ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న**

సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కోసం వేలేరు మండలాన్ని నాలుగు క్లస్టర్ లుగా ప్రకటించడం జరిగిందని ఈక్లస్టర్లలోనే వివిధ గ్రామాలవారు సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు నామినేషన్లు వేయాలని ఆయాక్లస్టర్లకు సంబంధించిన వివరాలు 1)కమ్మరిపేటలో 1.బండ తండ, 2.చింతలతండ, 3కమ్మరిపేట గ్రామాల అభ్యర్థులు, 2)మల్లికుదుర్లలో 1.సోడశపల్లి, 2.గుండ్లసాగర్. 3.మల్లికుదుర్ల, గ్రామాల అభ్యర్థులు 3)పీచరలో1.శాలపల్లి, 2.మద్దెలగూడెం,3.పీచర గ్రామాల అభ్యర్థులు 4)వేలేరులో 1.లోక్యతండ, 2.గొల్లకిష్టంపల్లి3, వేలేరు గ్రామాలకు సంబంధించిన అభ్యర్థులు సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు నామినేషన్లు దరఖాస్తు చేసుకోగలరని ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న ఒకప్రకటనలో కోరారు.

# నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు జాగ్రత్త వహించాలి



ప్రజాపక్షం/వెంకటాపూర్ : గ్రామ పంచాయతీ ఎన్నికలలో నామినేషన్ వేసే అభ్యర్థులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తహసీల్దార్ గిరిబాబు, ఎస్ఐ చల్ల రాజు, ఎంపీడీవో మూడు రాజు లు సూచించారు. నామినేషన్ దాఖలు పై వెంకటాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో శనివారం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.నామినేషన్‌తో పాటు ఇద్దరు సాక్షులతో సెల్ఫ్ డిక్లరేషన్ దాఖలు చేయాలని ,ఎవరైనా అభ్యర్థి నామినేషన్‌తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్‌ను దాఖలు చేయడంలో విఫలమైతే, అతను/ఆమె దానిని నామినేషన్ వేసే చివరి తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు దాఖలు చేయాలని పేర్కొన్నారు. డిక్లరేషన్ కోసం అఫిడవిట్ కానీ, నోటరీ కానీ అవసరం లేదని తెలిపారు. అన్ని నిలువ వరుసలను పూరించాలి. ఏ కాలమ్‌ను ఖాళీగా ఉంచకూడదన్నారు. ఏదైనా వస్తువుకు సంబంధించి అందించడానికి సమాచారం లేకుంటే, సందర్భానుసారంగా నిల్ లేదా వర్తించదు అని పేర్కొనాలన్నారు. పోస్టల్, బ్యాంక్ ఖాతా లేదా ఇతర బ్యాంక్ లలో ఖాతాలు అయినా నామినేషన్ వేసే అభ్యర్థి నూతన బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా జత చేయాలన్నారు. సర్పంచ్, వార్డ్ మెంబర్ సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుందని సూచనలను నామినేషన్ వేసే అభ్యర్థులు తప్పకుండా పాటించాలని అన్నారు.

# నేటి నుంచి రెండో విడత పంచాయితీ



ప్రజాపక్షం/హసన్ పర్తి: గ్రామపంచాయతీ రెండో దశ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్, వార్డ్ మెంబర్లు నామినేషన్లను ఆదివారం నుండి నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సుమనవాణి వివరాలను వెల్లడించారు.మండలంలోని 15 గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్లఎన్నికలకు గానుర5 క్లస్టర్లుగా అనంతసాగర్ ,సితంపేట, నాగారం ,సిద్దాపూర్, మల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీలను క్లస్టర్లుగా ఎంపిక చేశామని తెలిపారు.(1) అనంతసాగర్ గ్రామపంచాయతీ లోఅనంతసాగర్, మడిపల్లి, జయగిరి, (2) సీతంపేట గ్రామపంచాయతీ లోసీతంపేట, గుంటూరు పల్లి, పెంబర్తి,(3) నాగారం గ్రామపంచాయతీలో నాగారం,సీతానగరం, సూదన పల్లి, (4) సిద్దాపూర్ గ్రామ పంచాయతీలో సిద్దాపూర్, హెచ్ సి ఎస్ తండా, భైరాన్ పల్లి, ( 5) మల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో మల్లారెడ్డిపల్లి, కొత్తపల్లి , అర్వపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ,వార్డ్ మెంబర్లకు సూచించిన పంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్ ,వార్డ్ మెంబర్లు నామినేషన్లు స్వీకరించబడునని ఎంపీడీవో తెలిపారుతెలిపారు.

# ఉన్నత విలువలను నేర్పడంలో ఆయనకెవరు సాటిరారు



ప్రజాపక్షం/గూడూరు: విద్యార్థులకు ఉన్నత విలువలను నేర్పడంలో ఉపాధ్యాయులు బోడ బాల్యానాయక్‌ కు ఎవరు సాటిరారని ఆయన 36 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎంతో మందిని ఉన్నత స్థాయిలో నిలబెట్టారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాసం సారంగపాణి ఆయన గుర్తు చేశారు.శనివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మట్టెవాడ ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బోడ బాల్యానాయక్ ఉద్యోగ విరమణ అభినందన ఆత్మీయ సన్మాన సభ అట్టహాసంగా జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సారంగపాణి మాట్లాడుతూ ఉపాధ్యాయులు బాద బాల్యానాయక్ ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపారని ఆయన చదువు చెప్పిన విద్యార్థులు కొంతమంది జర్నలిస్టులుగా కొంత మంది మంచి ఉన్నత స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులుగా అన్నీ రంగాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు.ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో జన్మించడం జరిగిందని చిరుప్రాయంలోనే అనేక మందికి ఆదర్శంగా ఉండేందుకు చదువులో అన్నింటిలో ముందు ఉండేవాడని ఆయన అన్నారు.బోడ భారతి బాల్యానాయక్ శేష జీవితంలో భార్యాబిడ్డలతో సుఖ సంతోషాలతో సుఖ్ఖంగా ఉండాలని కోరుకున్నారు. ఆయన తన శేష జీవితాన్ని తన కుటుంబంతో కలిసి సంతోషంగా గడపాలని కోరుకున్నారు ఈకార్యక్రమంలో యంఈవో రవికుమార్ పెనుక శ్యామల టిడబ్ల్యూటియు జిల్లా అధ్యక్షుడు జీ శంకర్ పూనేం సమ్మయ్య పదేగే రమేష్ దారం స్వామి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒయాసిస్ పాఠశాలలో రోబోటిక్ ప్రదర్శనను ప్రారంభించిన డిఇఒ

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : దేశాయిపేట రోడ్ లో ఒయాసిస్ పబ్లిక్ పాఠశాలలో శనివారం రోబోటిక్ ఫెయిర్ ను పాఠశాల చైర్మన్ డాక్టర్.జె.ఎస్. పరంజ్యోతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు పాల్గొని రోబోటిక్ ప్రదర్శనను ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యాశాఖ అధికారి రంగయ్యనాయుడు మాట్లాడుతూ.. మానవుల కంటే విశ్వాసి నియంగా పనులు చేసేందుకు వ్యాపార పారిశ్రామిక రంగంలో రోబోటోలు విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయని తెలిపారు. ఈరోజుల్లో ప్రమాదకరమైన వైరస్ కు గురికాకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మనుషులకు సాధ్యం కాని పనులను ప్రమాదకరమైన మొండి పనులను చేసేందుకు రోబోలను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ జె.ఎస్. పరంజ్యోతి మాట్లాడుతూ... ఉత్పాదకత నిర్మాణ ప్యాకింగ్ రవాణా భూమి అంతరిక్ష అన్వేషణ శాస్త్ర చికిత్స ఆయుధ తయారీ ప్రయోగశాల పరిశోధనలు వినియోగదారుల పారిశ్రామిక ఉత్పత్తులను భారీ స్థాయిలో కార్యకలాపాలకు కూడా రోబోటులను విస్తృతంగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన శాస్త్రీయ ఆలోచన సమస్యల పరిష్కరించే నైపుణ్యాలు తదితర ప్రదర్శనలు పలువురిని ఆకర్షించాయి .ఈ ప్రదర్శనను జిల్లాలోని ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు తిలకించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చేరిన లక్ష్మణ్ తండాకు బిఆర్ఎస్ కార్యకర్తలు

ప్రజాపక్షం/దేవరుప్పుల: స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని లక్ష్మణ్ తండా గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత తమను ఆకట్టుకుందని, ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిశ్చయించుకున్నట్లుగా తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పార్టీ శ్రేణులు, కొత్తగా చేరిన నాయకులు చురుగ్గా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సజ్జన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని 7, 8, 9 వార్డులలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలి

ప్రజాపక్షం/జనగామ టౌన్: జనగామ పట్టణంలోని 7, 8, 9 వార్డులలోని పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు ఎండీ అజారుద్దీన్ అన్నారు. శనివారం పట్టణంలోని 7, 8, 9 వార్డులలో సీపీఎం పార్టీ పట్టణ కమిటీ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ వార్డులలో మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ ఎస్ఐ, సిబ్బంది పట్టించుకోకపోవడం వల్ల ఎక్కడ చెత్త అక్కడే ఉందన్నారు. ఇప్పటికైనా కమిషనర్ స్పెషల్ డ్రైవ్ తీసుకుని వార్డును సందర్శించి పూర్తిగా పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలన్నారు. లేదంటే లక్ష్మ య్యకుంట, గిర్నిగడ్డ గోదాం ఏరియా ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రిజ్వాన్, బాబర్, మున్నా, యాకూబ్, లక్ష్మణ్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: గ్రామ పంచాయితీ ఎన్నికల విధులను ప్రిసైడింగ్ అధికారులు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో వేదవతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారులకు ఒకరోజు ఎన్నికల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ ఎన్నికలలో మండలంలో 52845 మంది ఓటర్లు ఓటు హక్కు కలిగి ఉన్నారన్నారు. మూడవ విడత ఎన్నికలు నిర్వహించబడునన్నారు. 38 పోలింగ్ కేంద్రాలలో 336 పోలింగ్ స్టేషన్లు ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనాథ్ రెడ్డి, సూపరింటెంట్ రవీందర్, ఆర్ఐ నరసింహనాయక్, సీనియర్ అసిస్టెంట్ రవీందర్ మాస్టర్, ట్రైనర్స్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైబ్రాంట్ అకాడమీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ నక్కలగుట్ట లోని వైబ్రాంట్ అకాడమీ కోటా రాజస్థాన్ ఆధ్వర్యంలో ఈనెల 30న స్కాలర్ షిప్ ఎర్లీ అడ్మిషన్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు వైబ్రాంట్ అకాడమీ డైరెక్టర్ చిట్టిటి రాజేందర్ రెడ్డి హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అట్టి బ్రోచర్ ఆవిష్కరణ చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న అత్యంత ప్రతిభ కల విద్యార్థులు తమ ఉన్నతమైన లక్ష్యం కోరకు వైబ్రాంట్ అకాడమీ నిర్వహించే టాలెంట్ టెస్ట్ లో పాల్గొని వారి సృజనాత్మక శక్తిని నిరూపించుకోవాలని కోరారు.దేశంలోనే అగ్రగామి సంస్థ అయిన వైబ్రాంట్ అకాడమీ లోని వేల సంఖ్యలో విద్యార్థిని,విద్యార్థులు ఐఐటీ,నీట్ లలో సీట్లు సాధించారని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు గొప్ప అవకాశంగా భావించి టాలెంట్ టెస్ట్ కు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.మొదటి ఐదు ర్యాంకులు సాధించి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ట్యూషన్ ఫీజు ఉచితమని తెలిపారు.అనంతరం టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులకు మార్కుల ఆధారంగా ట్యూషన్ ఫీజు రాయితీ ఉంటుందని డైరెక్టర్ రాజేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్ శేషు కుమార్, అకాడమీ హెడ్ రామకృష్ణ, ఎజిఎంలు గుండాల రాజు,మాలోత్ నారాయణ సింగ్, దండు రాజు,కో ఆర్డినేటర్ రాము,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ విజయ్ కుమార్, పాల్గొన్నారు.

## మల్లూరు గుట్టపైన చల్లని మంచినీళ్లు (ఫ్రిడ్జ్) ఏర్పాటు

**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు హేమచల కొండల్లో స్వయంబు వెలసిన పుట్టుస్వామి శ్రీ లక్ష్మీనృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల దేవస్థానంలో భక్తుల సౌకర్యం కొరకు దాతల సహకారంతో శనివారం చల్లని మంచి నీరు అందించే రెండు వాటర్ కూలర్స్ (ఫ్రిడ్జ్) ఏర్పాటు చేశామని ఒక్కటి అన్నదాన సత్రంలో రెండవది విశ్రాంత శాలలో ఏర్పాటు చేశామని ఆలయంలో స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు చల్లని మంచి నీరు ఫ్రిడ్జ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఈఓ రెవెల్లి మహేష్ భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ, పవన కుమార చార్యులు, ఆలయ భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇద్దరు మహిళా కార్యకర్తలు సస్పెండ్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** గత కొన్ని రోజులుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజినీ భారతి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ వార్డు సభ్యులు తక్కళ్లపెల్లి ఉమారాణి, నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి శనివారం బహిష్కరిస్తున్నట్లు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కెసిఆర్ ఆమరణ దీక్ష చేపట్టిన చారిత్రక దినం



**ప్రజాపక్షం/నర్సంపేట:** తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ నేత కేసీఆర్ అమరణ దీక్ష చేపట్టిన చారిత్రకదినమని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపంవద్ద నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అని నినదించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఒక అపూర్వ ఘట్టం, యావత్ తెలంగాణ ప్రజలని, తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను ఏకం చేసిన దీక్ష, తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్ష దివస్ నిలుస్తుందన్నారు. 2009 నవంబర్ 29వ తేదీన భారత రాష్ట్ర సమితి (అప్పటి టీఆర్ఎస్) అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి, స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసిందన్నారు. సమగ్ర భారత దేశ రాజకీయ వ్యవస్థను కదిలించి, దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ కమిటీ బాధ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా కమిటీ బాధ్యులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు..

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి




**ప్రజాపక్షం/నర్సంపేట:** ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సివిల్ సప్లై రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. నర్సంపేట పట్టణంలో సివిల్ సప్లై గోదాము ప్రాంగణంలో అధ్యక్షులు బక్కెర కిషోర్ హమాలీ కార్మికుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలి కార్మికులను ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రేట్లు పెంచే అన వాయితిగా 2025 డిసెంబర్ తో ముగుస్తున్నందున రేట్లు అగ్రిమెంట్ హమాలి కార్మికులకు క్వింటాకి 45 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వ డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పని టైం లోపల ప్రమాదాలు జరిగినట్లయితే కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉన్నందున ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు.కార్మికులు రాష్ట్ర మొత్తం మీద నూతన గోదాము నిర్మించి హమాలి కార్మికులకు పని భద్రత కలిగించాలని, వారికి గుర్తింపు కార్డులు ప్రభుత్వం అందించాలని, కార్మికులను పని చేసే చోట మరుగుదొడ్డు మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ ఇల్లందుల సాంబయ్య, నర్సంపేట సివిల్ సప్లై గోదాం మేస్త్రి బక్కెర కిషోర్, తుప్పది వీర స్వామి, బయటి ఐలయ్య, కావడి మల్లయ్య, తుప్పది కుమార్, రాయరాకుల సతీష్, దేవుళ్ల పెల్లి అనిల్, ముద్ర బోయిన మహేందర్, కొలువుల సాంబయ్య, గండమాలయాక స్వామి, చిలువేరు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పనికర ఊర చెరువులో తుమ్మ చెట్లకు వరద దెబ్బ



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండల మండలం పనికర ఊర చెరువు ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా నిండిపోయింది. చెరువులో మునిగిన తుమ్మ చెట్లు పెద్ద యెత్తున ఎండిపోయి, విలువైన ప్రభుత్వ ఆస్తి నష్టపోయే పరిస్థితి నెలకొంది. స్థానికుల సమాచారం ప్రకారం చెరువులో ఉన్న తుమ్మ చెట్ల విలువ లక్షల్లో ఉండడంతో వీటిపై చుట్టుపక్క గ్రామాల కొంత మంది కంటగొప్పి ఉంచినట్లు తెలుస్తోంది. రాత్రి వేళల్లో తరలింపు ప్రమాదం ఉన్నందున వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెట్లపై రెవెన్యూ, ఐబి శాఖలు వెంటనే శాస్త్రీయంగా అంచనా వేసి బేరం వేసి ప్రభుత్వ ఖాతాలోకి సొమ్ము జమ చేయాల్సిన బాధ్యత ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ఏ శాఖ స్పందించకపోవడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేపుతోంది. ప్రభుత్వ ఆస్తి ఇలా ఎండిపోయి పాడియిపోవడం, ఏ విచారణ లేకుండా రాత్రికి రాత్రే చెట్లు మాయం కావడం ఇవన్ని ఆందోళన కలిగించే అంశాలే, తక్షణ చర్యలు తీసుకుంటనే నష్టం నివారించవచ్చునని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పనికర ఊర చెరువులో ఎండిపోయిన తుమ్మ చెట్లు, వాటిని చుట్టుముట్టిన ప్రమాదాలు ప్రస్తుతం మండలంలో పెద్ద చర్చగా మారాయి. అధికార యంత్రాంగం వెంటనే స్పందిస్తుందేమో చూడాలి.

## ఇందిరమ్మ గృహాల నిర్మాణం వేగవంతం

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలో మంజూరైన 630 ఇందిరమ్మ గృహాలలో పైలెట్ గ్రామం బొల్లికొండతో సహా 80 శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తయిందని, మిగతా ఇళ్ల పనులు కూడా ఎన్నికల అనంతరం వందకు వంద శాతం పూర్తి చేయనున్నట్లు ఏఈ జగదీశ్వర్ తెలిపారు. పురోహితుల సూచనలు, వ్యక్తిగత కారణాలు, మంచి రోజులు కలిసి రాకపోవడం వలన కొన్ని చోట్ల ఇళ్ల పూజ, నిర్మాణ కార్యక్రమాలు వాయిదా పడినట్లు లబ్ధిదారులు తెలిపారని ఆయన పేర్కొన్నారు. ఇక ఎన్నికల కోడ్ ప్రభావంతో నూతన గృహాల నిర్మాణం మంజూరు, లాంటి పనులు ఆగిపోయినా, కోడ్ ముగిసినా వెంటనే మిగతా నిర్మాణాలు కూడా వేగవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం, సంబంధిత శాఖ లబ్ధిదారుల పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని, స్థానిక నేతలు కూడా నిర్మాణాల పురోగతికి సహకరిస్తున్నారని జగదీశ్వర్ చెప్పారు. 80 శాతం పూర్తైన ఇళ్లు మిగతా నిర్మాణ పనులు ఎన్నికల సమయంలో 100 శాతం పూర్తి చేయగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లోకి చేరికలు

**ప్రజాపక్షం/సంగెం:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి చేరుతున్నారని ఆయన అన్నారు. శనివారం సంగెం మండలం పల్లారి గూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మరియు బీజేపీ నాయకులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## సొంత గూటికి చేరిన యాదవరెడ్డి

**ప్రజాపక్షం/రాయపర్తి:** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెరటి యాదవరెడ్డి శుక్రవారం కాంగ్రెస్‌లో చేరగా శనివారం మళ్లీ ఆయన బీఆర్ఎస్‌లోకి చేరగా ఆయనకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, ముఖ్య నాయకులు సంధి దేవేందర్‌రెడ్డి, తేతాకుల మహేందర్‌రెడ్డి, గూడెల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

## ఆశాలపల్లి సర్పంచ్ ఎన్నిక ఒక్క ఓటరే ఉండగా.. జాక్‌పాట్ కొట్టిన కొంగర మల్లమ్మ

**ప్రజాపక్షం/సంగెం:** స్థానిక ఎన్నికలంటే కోలాహలం, తీవ్రమైన పోటీ, ప్రచార పర్వంతో పాటు అనేక సమీకరణాలు ఉంటాయి. కానీ వరంగల్ జిల్లా, సంగెం మండలంలోని ఆశాలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక మాత్రం వీటన్నింటికీ భిన్నంగా, ఒక అరుదైన పరిణామంతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక్కడ మొత్తం ఓటర్లు 1,600 మందికి పైగా ఉన్నప్పటికీ, రిజర్వేషన్ కారణంగా కేవలం ఒక్క ఎస్సీ మహిళా ఓటర్ మాత్రమే పోటీకి అర్హత సాధించడం విశేషం. ఆమెనే కొంగర మల్లమ్మ, ఈ ఎన్నికల్లో జాక్‌పాట్ కొట్టిన అభ్యర్థి. ఏకైక ఎస్సీ మహిళా ఓటరు మల్లమ్మ ఆశాలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఈసారి ఎస్సీ మహిళకు రిజర్వ్ చేయబడింది. గ్రామంలో దాదాపు 1,600 మందికి పైగా ఓటర్లు ఉన్నప్పటికీ, ఎస్సీ మహిళా కోటాకు అర్హత గల ఓటర్లు కొంగర మల్లమ్మ ఒక్కరే కావడంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం స్పష్టమైంది. ఇలాంటి సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్న మల్లమ్మ, రిజర్వేషన్ ప్రక్రియతో అకస్మాత్తుగా రాజకీయాల్లో కేంద్రబిందువుగా మారారు.

## ఒయాసిస్ పాఠశాలలో రోబోటిక్ ప్రదర్శనను ప్రారంభం

**ప్రజాపక్షం/వరంగల్:** వరంగల్ పట్టణంలోనిదేశాయిపేట రోడ్ లో ఒయాసిస్ పబ్లిక్ పాఠశాలలో శనివారం రోబోటిక్ ఫైర్‌ను పాఠశాల చైర్మన్ డాక్టర్ జెవన్ పరంజ్యోతి నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు పాల్గొని రోబోటిక్ ప్రదర్శనను శనివారం ప్రారంభించారు.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యాశాఖ అధికారి రంగయ్యనాయుడు మాట్లాడుతూ మానవుల కంటే విశ్వాసినియంగా పనులు చేసేందుకు వ్యాపార పారిశ్రామిక రంగంలో రోబోటోలు విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** పౌర హక్కుల ద్వారానే అసమానతలు తొలగిపోతాయని రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామస్వామి అన్నారు. శనివారం భూపాలపల్లి తహశీల్దార్ శ్రీనివాసు లు ఆదేశాల మేరకు జంగేడు పరిధిలోని గడ్డిగానిపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవ అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ, ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించడం ద్వారానే అసమానతలు తొలగిపోతాయని తెలిపారు. పౌర హక్కులను ప్రోత్సహించడం ద్వారా పౌరుల హక్కుల లో వివక్షను అంతం చేయడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పున్నంచందర్, జిపిఓ బండి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది వరుణ్, తరుణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

### ఎసిపి రవిందర్ రెడ్డి

**ప్రజాపక్షం/బెజ్జంకి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సిద్దిపేట ఏసీపీ రవిందర్ రెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల వెంట కవాతు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఎన్నికలలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఎవరైనా ఎన్నికలు కోడ్‌ను ఉల్లంగిస్తే వారిపై చట్టపరమైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట రూరల్ సిఐ శ్రీను, ఎస్ఐ బి.సౌజన్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన



**ప్రజాపక్షం/బెజ్జంకి :** ప్రతి ఒక్కరు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి గిర్దావర్ సంతోష్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో పౌర హక్కుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనాన్ని నిర్మూలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిపివో సమ్మయ్య, పంచాయితీ కార్యదర్శి సురేష్, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, కిరణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా అధికారి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శనివారం నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎక్స్పెండిచర్ అబ్జర్వేషన్ అధికారి జిల్ఫీ ఆయన మాట్లాడుతూ నామినేషన్ల సరళి అధికారులకు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఆయన వెంట తహసిల్దార్ మల్లయ్య ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు. నామినేషన్ల భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్ఐ శంకర్ తన సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** స్థానిక సంస్థల ఎన్నికల్లో చివరి రోజు శనివారం ఉదయం 10:30 నుండి సాయంత్రం వరకు అట్టహాసంగా ముగిసిన నామినేషన్ల పర్వం మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మండల పరిషత్ ప్రాంగణమంతా జనాలతో కిక్కేసిపోయింది. సాయంత్రం ఐదు గంటల తర్వాత లైన్లో ఉన్న అభ్యర్థులకు అధికారులు టోకెన్లు ఇచ్చి వారి నామినేషన్ పత్రాలు స్వీకరించారు.

# ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

### వ్యవసాయ శాఖ అధికారి రాంపసాద్



**ప్రజాపక్షం/రేగోడ్ :** రేగోడ్ మండల కేంద్రంలోని జగిర్యాల గ్రామ శివారులో నాగారం ధనరాజ్ ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. నీటి సౌకర్యం ఉన్న రైతులు పత్తి వరి తోపాటు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని అన్నారు. ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా కంపెనీలు కొనుగోలు చేస్తారని అన్నారు. ఎకరాకు 57 మొక్కలు నాటుకోవచ్చని అన్నారు. ప్రభుత్వం రాయితీపై ఒక్కటి రూ.20కే అందిస్తోందని చెప్పారు. బిందు సేద్యం పరికరాలపై ఎస్సీ ఎస్టీలకు 100శాతం బీసీలకు 90 శాతం మిగతా వారికి 80 శాతం రాయితీ అభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్ లీవ్ ఫామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్ ఉన్నారు.

# గ్రామ పంచాయతీలకు వచ్చేది కేంద్ర ప్రభుత్వ నిధులే



### భాజపా మండల అధ్యక్షులు హరీష్

**ప్రజాపక్షం/కొల్చారం :** స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామ పంచాయతీలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు పోటీ చేసి విజయం సాధిస్తామని భాజపా మండల శాఖ అధ్యక్షులు చిన్నగనాపూర్ పంతులు హరీష్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక సంస్థల సర్వంచుల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని చిన్న ఘనాపూర్ శివారులోని అంకుశం గెస్ట్ హౌస్‌లో మండల అధ్యక్షుడు హరీష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి యొక్క ముఖ్య ఉద్దేశం గత పది సంవత్సరాలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలోని జరిగిన అభివృద్ధి గురించి వివరించడం జరిగింది. అలాగే మండలం లోని ప్రజలు విజ్ఞతగా ఆలోచించి గ్రామాలను అభివృద్ధిపరిచే భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గుండు నాని ,పల్లె రవి కాంత్, చిటుకుల యాదగిరి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియమావళిని పాటించేలా చర్యలు

### నర్సాపూర్ ఆర్‌డీఓ మహిపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** నిబంధనలను అనుసరించి ఎన్నికల నియమావళిని పాటించేలా ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టాలని నర్సాపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహిపాల్‌రెడ్డి అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వసతుల గురించి ఎన్నికల సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాట్లు, పార్కింగ్ సౌకర్యం గురించి తహశీల్దార్ కమలాద్రి, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బంది కోసం పాఠశాల ప్రాంగణాన్ని ఆర్‌డీఓ పరిశీలించడం జరిగింది. అంతకుముందు తహశీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ మాట్లాడుతూ పారదర్శకంగా గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, అందుకు అన్ని పార్టీల నాయకులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కమలాద్రి, ఉపతహశీల్దార్ షఫియోద్దిన్, గిరిదావర్ నిరంజన్, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, ఎంపీఓ తిరుపతి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి సిబ్బంది ఉన్నారు.

# నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపిపి



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై,రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు. మాజీ వైస్ ఎంపీపీ విటల్ రెడ్డి,మాజీ సర్పంచ్ వెంకటేశం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్దార్ ఖాన్, వీరబోయిన గోపాల్, వీరబోయిన రమేష్, సత్యనారాయణ, దాచారం రాజు, ప్రభాకర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఒక వజ్రాయుధమని, ప్రజలు ఓటును ఎలాంటి డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో స్వచ్ఛందంగా వెళ్లి ఓటు హక్కు ఉన్న వారందరూ తమ ఓటు హక్కును ఉపయోగించి ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించాలని జిల్లా ఎన్నికల అధికారి రవి కిరణ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా సమాచార పౌర సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పల్లవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ఎన్నికల అధికారి రవి కిరణ్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి పల్లవి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని నిడిగొండ గ్రామంలో ప్రజలకు ఓటు హక్కు అవగాహనపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాత ప్రదర్శన ద్వారా ప్రజలకు ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు శంకర్, సంజీవ, గణేష్, సోమయ్య, కనకరాజు, స్వప్న, చంద్రశేఖర్, కనకరాజు, రంజాన్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై బ్యాంకు ఖాతాదారులకు అవగాహన

**ప్రజాపక్షం/రేగోడ్ :** రేగోడ్ తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల పై బ్యాంకు ఖాతాదారులకు మేనేజర్ రాజేష్ శనివారం కంపూటర్ సెక్యూరిటీ డే సందర్బంగా అవగాహన కల్పించారు మొబైల్ ఫోన్లలో బ్యాంకు లింకేజీలు పీఎం కిసాన్ వెరిఫికేషన్ అంటూ వస్తున్న లింకులను ఓపెన్ చేయవద్దని అన్నారు బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నాం అంటూ ఓటిపి చెప్పవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ గౌడ్ అజయ్ కుమార్ భూమయ్య ఉదయ్ సాయిలు తదితరులు ఉన్నారు

## సర్పంచ్ పదవులకు ఏకగ్రీవ తీర్మానాలు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎన్నికల హడావిడి నెలకొంది. ఈనెల 30న నామినేషన్లు వెయ్యనుండగా కొన్ని గ్రామాలు ముందే ఏకగ్రీవం తీర్మానాలు చేసుకున్నాయి. నిజాంపేట మండలం నగరం తండాలో సర్పంచ్‌గా అంతంపల్లి సుశీల సురేష్‌ను ఏకగ్రీవం చేయాలని తీర్మానించారు. అలాగే తిప్పనగుల్ల గ్రామంలో సర్పంచ్ నాయిని లత శంకర్‌గా, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను కూడా ఏకగ్రీవ తీర్మానం చేశారు. నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని, మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని సికింద్లాపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కిర్తిశేషులు దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సతీమణి అరుణరెడ్డి శనివారం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లాలో అత్యధిక స్థానాలను కాంగ్రెస్‌పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్‌గౌడ్, సీనియర్ నాయకులు బండారి గంగాధర్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని చెంది జేఎస్ఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్‌పార్టీ మండల కార్యకర్తల విస్రృతస్థాయి సమావేశం నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ తెలిపారు. స్థానిక ఎన్నికలలో అనుసరించాల్సిన విధి విధానాల కోసం సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు. నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# వచ్చే నెల 21న జాతీయ లోక్ అదాలత్

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లా ప్రదాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర శనివారం జిల్లా కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. డిసెంబర్ 21 జరగబోయే జాతీయ లోకాదాలత్ నిర్వహణకు సంబందించిన ఏర్పాట్లు సమన్వయ చర్యలు ,కేసులు గుర్తింపు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కమ్ చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవా అధికారి జిల్లా జి.భవాని చంద్ర అధ్యక్షత వహించగా జిల్లా న్యాయ సేవా అధికారి కార్యదర్శి బి.సౌజన్య పాల్గొన్నారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో ప్రజలకు వేగవంతమైన తక్కువ వ్యయంతో, సయోధ్య పద్ధతిలో న్యాయం అందించే వేదిక అని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ కోర్టుల పెండింగ్‌లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు శాంతియుత పరిష్కారం లభించడం లోక్ అదాలత్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. పోలీసు శాఖ సహకారం వల్ల సమాజంలో న్యాయ అవగాహన పెరిగి వివాదాలు సయోధ్య పద్ధతిలో పరిస్కారం పొందుతాయని గమనించారు. పోలీసు అధికారులకు సూచిస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో సమోధ్య సాధ్యమైన కేసులను ముందుగానే గుర్తించి వాటి జాబితాలు సిద్ధం చేయాలని కంపౌండబుల్ క్రిమినల్ కేసులు చెక్కు టౌన్స్ కేసులు చిన్నపాటి వివాదాలు కుటుంబ సంబందిత మోటర్ యాక్సిగెంట్ క్లైయిమ్ కేసులను ప్రాధాన్యతగా గుర్తించాలని అన్నారు. ప్రతి కేసు సయోధ్య ద్వారా పరిష్కారం పొందితే అది రెండు పక్షాలకు లాభదాయకం అవుతుందని ప్రజల న్యాయ సమస్యలను కోర్టు వరకు రాకుండానే శాంతి యుత పద్ధతిలో పరిష్కరించడం ద్వారా సమాజంలో న్యాయం ,నమ్మకం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతం కావడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలు తమ కేసులు లోక్ అదాలత్‌లో సయోధ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలనుకుంటే జిల్లా న్యాయ సేవా అధికారం సంగారెడ్డి కార్యాలయాన్ని సంబంధిత కోర్టు న్యాయ సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చునని తెలిపారు.

# వ్యాసరచన పోటీలకు విజేతలకు బహుమతులు



**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** పటాన్‌చెరు పట్టణంలోని ఈ నెల 26వ తేదిన నిర్వహించిన 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో ఎండిఆర్ పౌండేషన్ కో ఫౌండర్ మాదిరి వృథ్వీరాజ్ ఆద్వర్యంలో వ్యాస రచన పోటీలు నిర్వహించబడ్డాయి. సుమారు 18 పాఠశాలకు చెందిన రెండువేల పై చిలుకు విద్యార్థులు పాల్గొనగా అందులో 8,9,10వ తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 180 విజేతలకు శనివారం పటాన్‌చెరు జేసి లయన్స్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేశారు. అదే సందర్భంగా రాజ్యాంగం మన హక్కులు బాధ్యతలపై అవగాహన సదస్సు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కూన వేణు సంగారెడ్డి కోర్టు ప్రాసిక్యూటర్ శ్రీరాములు ,లా అండ్ ఆర్డర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వినాయక రెడ్డి, షెడ్యూల్ కులాల పరిరక్షణ సమితి నాయకులు రుద్రారం, శంకర్, సిపిఐ నాయకులు ప్రకాశ్‌రావు ,పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎం. ఓ ప్రవీణ, రిటైర్డ్ హెడ్మాస్టర్ అండ్ అడ్వకేట్ మామిళ్ల కిషన్ కుమార్, ఉపాధ్యాయులు సాయి, తేజ ఎస్సీ ,ఎస్టీ అలాస్రీటీ విజెలెన్స్ ,కమిటీ నియోజకవర్గ సభ్యులు చంద్రశేఖర్, అడ్వకేట్ విజయ్ కుమార్, మహేష్ రిటైర్డ్ ఆర్మీ ఎస్ఎస్ కమాండో మున్నాతో పాటు వివిద పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు ,ఎండిఆర్ పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# విజ్ డమ్ ప్రీస్కూల్‌లో సీసన్స్ డే వేడుకలు



**ప్రజాపక్షం/నర్సంపేట:** విజ్‌డమ్ ప్రీ స్కూల్‌లో సీసన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలను విజ్‌డమ్ పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్‌ల హాజరై శనివారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈవేడుకల్లో వర్షంలో తడిసిన యెడల వచ్చే వ్యాధులపై ఉపాధ్యాయులు వివరించారు. చలికాల విశిష్టతను, చలికాలంలో ధరించే దుస్తుల గురించి చిన్నారులు వేషాధారణలో వివరించారు. ఈకార్యక్రమంలో ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, అకాడమిక్ అడ్వైజర్ నాజియ ఇక్బాల్ అకాడమిక్ ఇంచార్జి హారిక, ఉపాధ్యాయులు దివ్య, సరితారాణి, మాధవి, రాధిక, అఖిల, స్వాతి, సౌజన్య, రవళి, సుజాత, రజనీ కుమారి, కళ్యాణి, శ్రీలత, భద్రయ్య, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులుపాల్గొన్నారు.

# వేస్ట్ వస్తువులతో ఆదాయం

**ప్రజాపక్షం/ములుగు :** రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్‌జిసి ములుగు జిల్లా పరిధిలో శనివారం బాలికల ఉన్నత పాఠశాలలో వేస్ట్ టూ హెల్త్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి సుమారుగా 30 పాఠశాలలు వేస్ట్ పదార్థాలతో పనికి వచ్చే, ఆలంకరణగా ఉపయోగపడే, ఇంటిలో అలంకరణకు ఉపయోగపడే వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బొస్కే విద్యాసాగర్ మాట్లాడుతూ మన పరిసరాలలో ఇంట్లో ఏర్పడే చెత్త నుండి వేస్ట్ నుండి ఉపయోగకరనమైనటువంటి వస్తువులను తయారుచేసే పర్యావరణాన్ని కాపాడాలని, పొల్యూషన్‌ను తగ్గించి వేస్ట్ నుండి ఆదాయాన్ని సంపాదించవచ్చునని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో మొదటి బహుమతి బండారుపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు, ద్వితీయ బహుమతిగా పస్రా ఉన్నత పాఠశాల విద్యార్థులు, తృతీయ బహుమతిగా ములుగు మైనార్టీ స్కూల్ విద్యార్థులు నగదు బహుమతులను పొందారు. వీటితో పాటు మూడు కన్సోలేషన్ బహుమతులను కేజిబివి తాడ్వాయి. జడ్పిహెచ్ఎస్ పత్తిపల్లి, సాధన పాఠశాల విద్యార్థులు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.పుష్ప, ఎఫ్‌పిఎస్‌టి ములుగు జిల్లా అధ్యక్షులు సిరుప సతీష్ కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ఎన్నికలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్లో సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ వ్యయ పరిశీలకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా పంచాయతీ ఎన్నికలు జరిగేలా అధికారులు కృషిచేయాలని సూచించారు. ఆయా బృందాలు ,అధికారులందరూ తమ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ మాట్లాడుతూ వ్యయ నియంత్రణలో ఏఈఓల పాత్ర కీలకమైనదని అన్నారు. ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలని ఎన్నికలను ప్రబావితం చేసి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎఫ్ ఎస్ టీ వివి.టి విస్ టి ఎస్ బృందాలు ఏఈఓస్ నిర్వర్తించాల్సిన బాధ్యతలు విధులను వివరించారు. ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జానకీ రెడ్డి డిపిఓ సాయిబాబా డిఆర్‌డిఓ జ్యోతి డిసీఓ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాల సందర్శన



సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా నామినేషన్ల ప్రక్రియ పారదర్వకంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తిక్ రెడ్డి అధికారులు సూచించారు. శనివారం జిల్లా పంచాయతీ ఎన్నికల సాదారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి హౌసింగ్ పీడి చలపతి రావుతో కలిసి కాశీపూర్ ,కంది, రైతు వేదికలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను నామినేషన్లను పరిశీలించారు. ఈ సందర్బంగా సాదారణ పరిశీలకులు కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఏలాంటి పొరపాట్లు తావు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసి క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఆయా గ్రామ పంచాయతీలకు సంబందించి వచ్చిన నామినేషన్ల దరఖాస్తు వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ ,ఎంపిఓ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు రానున్న ఎన్నికల్లో బుద్ధిచెప్పాలి

## నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/నర్సంపేట :** అభివృద్ధి పనులను రద్దుచేసినా కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికలలో ప్రజలు బుద్ధిచెప్పాలని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సర్పంచ్ ఎన్నికలలో భాగంగా నర్సంపేట మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించగా సమావేశాలు ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై ప్రసంగించారు. అభివృద్ధి పనులను రద్దుచేసినా కాంగ్రెస్ పార్టీకి రానున్నా ఎన్నికలలో ప్రజలు బుద్ధిచెప్పాలన్నారు. శాసనసభ్యుడిగా నేను తెచ్చిన నిధులనే ముఖ్యమంత్రి రేపు నర్సంపేటలో శంకుస్థాపనలు, భూమి పూజలు చేయబోతున్నారన్నారు. రూ.183 కోట్లతో నర్సంపేటలో మెడికల్ కళాశాలను మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుతో శంకుస్థాపన చేయించానని, అయితే జిల్లా హాస్పిటల్ పూర్తిచేశాను, కళాశాలను నడిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ పైన, మెడికల్ కళాశాల పైన పేపర్లో ప్రతిరోజూ వార్తలు వస్తున్నవి, పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జి, మండల ఎన్నికల కన్వీనర్, మండల కార్యదర్శి, మాజీ ఎంపీపీ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీఎంపిటిసిలు, అన్ని గ్రామాల అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రఘునాథపల్లి సర్పంచ్ అభ్యర్థిగా వనమాల నామినేషన్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ చివరి రోజున రఘునాథపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువ నాయకుని తల్లి నీలం వనమాల కాంగ్రెస్ పార్టీ తరుపున సర్పంచ్ అభ్యర్థిగా తన నామినేషన్ సమర్పించేందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు అందరు కలిసి డప్పు చప్పుళ్లతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో కాంగ్రెస్ తరుపున సర్పంచ్ అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మహేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అజయ్, మాజీ ఎంపీటీసీ ఉష రవి, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బాషు మియా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో దీక్షా దినోత్సవం

**ప్రజాపక్షం/నెక్కొండ:** నవంబర్ 29 దీక్షా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్కొండలో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుతో జరిగిన ఈ కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో తిరుగులోని రోజు నవంబర్ 29 కెసిఆర్ దీక్షతో ఉద్యమం అగ్ని జ్వాలలా మంటలెత్తింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సూరయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు బిక్షపతితో పాటు పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, నెక్కొండ మార్కెట్ మాజీ చైర్మన్ గుంటుక సోమయ్య, లావుడియా హరికిషన్, కట్కూరి నరేందర్ రెడ్డి, రెడ్లవాడ పిఏసిఎస్ చైర్మన్ జలగం సంపత్‌రావు, గాదె భద్రయ్య, కారింగుల సురేష్ పాల్గొన్నారు.

# మండలంలో నామినేషన్లకు 14 క్లస్టర్ సెంటర్లు సిద్ధం

**ప్రజాపక్షం/నెక్కొండ :** మండలంలోని 39 గ్రామ పంచాయతీలకు 14 క్లస్టర్ల ఆధారంగా వార్డు, సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ స్వీకరణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నెక్కొండ మండలంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల కోసం ఏర్పాటు చేసిన 14 క్లస్టర్ సెంటర్ల వివరాలను ఎన్నికల అధికారులు ప్రకటించారు. మొత్తం 39 గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు సంబంధిత క్లస్టర్ సెంటర్ల వద్ద స్వీకరించబడనున్నాయి. ప్రజలకు ఎలాంటి గందరగోళం లేకుండా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సాగేందుకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసినట్లు ఎంపిడిఓ యాసం లావణ్య తెలిపారు. క్లస్టర్ వారీగా గ్రామాలు అలంకానిపేట్ క్లసర్‌లో అలంకానిపేట.. 10 వార్డులు, బొల్లికొండ...10 వార్డు లు, రెడ్డియనాయక్ తండా.. 8 వార్డులు, అమీన్‌పేట్ క్లస్టర్‌లో అమీన్ పేట్... 8 వార్డులు, పనికర...8 వార్డులు, రామన్నకుంట తండా... 8 వార్డులు, తండా...8 వార్డులు అప్పలరావుపేట క్లస్టర్‌లో అప్పలరావుపేట...10 వార్లు, తోపనపల్లి....10 వార్డులు, వెంకటాపురం...10వార్డులు, బంజారపల్లి క్లస్టర్ పరిధిలో బంజారపల్లి...8వార్డులు, లావుడియా వాగ్యనాయక్ తండా....8 వార్డులు, చంద్రుగొండ క్లస్టర్‌లో చంద్రుగొండ...10వార్డులు, గొల్లపల్లి...10 వార్లు, మూడు తండా....8 వార్డులు, దీక్షకుంట క్లస్టర్‌లో దీక్షకుంట...10 వార్లు, దేవుని తండా....8 వార్డులు, సీతారాంపురం...6 వార్డులు, ముదిగొండ క్లస్టర్ పరిధిలో హరిచంద్ తండా...8 వార్డులు, ముదిగొండ....8 వార్డులు, గుండ్రపల్లి క్లస్టర్‌లో గుండ్రపల్లి...10 వార్డులు, కసానతండా....8 వార్డులు, మడిపల్లి....8 వార్డులు, నాగారం క్లస్టర్‌లో నాగారం...10 వార్లు, నక్కలగుట్ట తండా ....8 వార్డులు, కాగా నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ క్లస్టర్లు నెక్కొండ 14 వార్డులు, నెక్కొండ తండా ఆరు వార్డులు, పత్తిపాక 8 వార్డులు, పెద్ద కొరుపోలు క్లస్టర్‌లో కొరుపోలు 10 వార్డులు, వెంకటతండా 8 వార్లు, రెడ్డవాడ క్లస్టర్లు అజ్మీర మంగ్య తండా 8 వార్డులు, గొట్లకొండ 8 వార్డులు, రెడ్లవాడ 10 వార్డులు, సాయిరెడ్డిపల్లి క్లస్టర్‌లో మహబూబ్‌నాయక్ తండా 8 వార్డులు, పిట్టకాలు బోడు తండా 8 వార్డులు, సాయిరెడ్డిపల్లి 8 వార్డులు, సూరిపల్లి క్లస్టర్‌లో చెరువుముందరి తండా 8, చిన్న కొరుపోలు 8 వార్డులు, సూరిపల్లి 10వార్డులు ఎంపిడిఓ యాసం లావణ్య మాట్లాడుతూ కేటాయించిన గ్రామాల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వెయ్యాలని ప్రజల సౌకర్యార్థం క్లస్టర్లుగా నామినేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామని ఆమె అన్నారు. కేటాయించిన క్లస్టర్ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు వార్డు మెంబర్లుగా పోటీ చేసే వారు నామినేషన్ వేయాలని ఆమె అన్నారు.



## అభివృద్ధికి ఆమడ దూరంలో గిరిజన గ్రామాలు

**ప్రజాపక్షం/మంగపేట :** మండలం లోని 25 గ్రామ పంచాయతీలలో ఆదివాసి గిరిజన గ్రామాలపై అధికార వివక్షత చూపుతో అభివృద్ధి ఆమడ దూరంలో గిరిజన గ్రామాలు ఉన్నాయని మన్య సీమ పరిరక్షణ సమితి డోలుదెబ్బ మండల అధ్యక్షులు తాటి నాగరాజు అన్నారు. శనివారం ఎంపీడీవో బద్రునాయక్‌ను కలిసి మెమొరాండం ఇచ్చి వివరించారు. జీవో ఆర్టికల్ నెం 109 జీవో ద్వారా 2021 ప్రకారము ఏజెన్సీ ప్రాంతములో అభివృద్ధి కొరకు మంజూరు అయిన నిధులు విటిడిఏ ద్వారా ట్రైబల్ ఏరియాలో గిరిజనులకు ఇవ్వాలి నాన్ ట్రైబల్‌కు ఇవ్వవద్దు పేసా చట్టం 1998 పేసా చట్టం 2011 రూల్స్ ప్రకారము పేసా చట్టం గ్రామ సభ పెట్టి గ్రామ సభ తీర్మానములు చేసిన తరువాత పనులు మొదలుపెట్టాలి. పేసా చట్టం 2011 రూల్ ప్రకారం కమలాపురం మంగపేట నర్సాపురం రాజుపేట రమణక్కపేట కత్తిగూడెం రామచంద్రునిపేట వాడగూడెం మల్లూరు నర్సింహాసాగర్ గ్రామాలకు నిధులు మంజూరు అయినవి ఆ నిధులు గిరిజన నివాసాలు గూడెల్లో గ్రామాలలో నిధులు ఖర్చు పెట్టాలి విడిసిలు గిరిజనేతరులకు ఇవ్వవద్దని కోరుతూ మండలంలోని 25 గ్రామపంచాయతీలు ఉండగా ఏ ఒక్క గిరిజన గ్రామానికి పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ నిధులు ఇవ్వకపోవడం బాధాకరం గిరిజనులపై గిరిజన చట్టాలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి దణసరి అనసూయ సీతక్క ముందు గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని వివరించారు. ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి జిల్లా నాయకులు తోలేం నరసింహారావు, అన్నెబోయిన సమ్మయ్య, జబ్బ నరేష్, జోగ బాబు, మన్య సీమ జిల్లా మహిళా నాయకులు ఇరుప అరుణ తోలేం సౌమ్య, మన్య సీమ యుత్ నాయకులు సబ్కా కార్తీక్, తల్లడి సునీల్, మంకిడి మనోజ్ పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన కెసిఆర్

శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** 60 ఏండ్ల తెలంగాణ కలను సాకారం చేసిన మహనీయుడు కేసీఆర్ అని శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి అన్నారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండలోని నక్కలగుట్ట వద్ద ఉన్న కాళోజీ విగ్రహం వద్ద దీక్షా దివస్ కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు. మొదట తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. అలాగే తెలంగాణ అమర వీరుల స్థూపానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి, అనంతరం కాళోజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు కేసీఆర్ అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీ కాంతరావు మాట్లాడుతూ కేసీఆర్ పోరాటం వలనే తెలంగాణ వచ్చిందని, కేసీఆర్ ఉద్యమ ప్రస్థానంలో 2001 నుంచి నేటి వరకు కొనసాగానని,నాడు 2009 కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు బయలుదేరిన నాడు వెంట ఉన్నామని చెప్పారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను సాకారం చేసిన నేత కేసీఆర్ అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, వొడితల సతీష్ బాబు, మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, లింగంపెల్లి కిషన్ రెడ్డి, మర్రి యాదవ రెడ్డి, ఎల్లావుల లలితా యాదవ్, గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్, కార్పొరేటర్లు సోదా కిరణ్, బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ రావు, బోయినపల్లి రంజిత్ రావు, ఇమ్మడి లోహితా రాజు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, కుసుమ లక్ష్మీనారాయణ, ఉడతల సారంగపాణి, నాయకులు జనార్ధన్ గౌడ్, రవీందర్ రావు, నాయిమొద్దీన్, పులి రజినీకాంత్, రజినీకుమార్, హరి రమాదేవి, దూలం వెంకన్న పాల్గొన్నారు.



## ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లాలి




మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రాష్ట్రంలో ఎన్నికలు ఏదైనా ఎగిరేది గులాబీ జెండా నేనని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం టిఆర్ఎస్ ఉద్యమంలో పనిచేసిన నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, సిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు మందల రవీందర్ రెడ్డి, బండారి రవి, పిన్ రెడ్డి రాజిరెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు బడితల సమ్మయ్య, మాజీ కౌన్సిలర్లు నూనె రాజు, దారా పూలమ్మ, మేకల రజిత మల్లేష్, బానోతు జుమ్మలాల్ రజిత, మండలాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు

**ప్రజాపక్షం/ములుగు :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలోని గ్రామ పంచాయతీలను క్లస్టర్లను ఏర్పాటు చేసి ఒక రిటర్నింగ్ అధికారిని, సహాయ రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. ప్రతి రోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టి పోల్ సాఫ్ట్‌వేర్‌లో ఆర్ఓలు నివేదికలు ఎన్నికల ప్రాసెస్ మాడల్‌ను ఉంచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైన్లు, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యాసాధనకు విద్యార్థులు పోరాడాలి

పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు

**ప్రజాపక్షం/నర్సంపేట :** శాస్త్రీయ విద్యాసాధనకై విద్యార్థులు పోరాడాలని పిడిఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు పిలుపునిచ్చారు. పగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) ఉమ్మడి వరంగల్ జిల్లా 23వ మహాసభ సందర్భంగా నర్సంపేటలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం నందు నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్ జెండాను ఎగరవేయగా, ప్రతినిధుల సభలో అమరవీరుల సంతాప తీర్మానాన్ని పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ ప్రవేశపెట్టాడు. ఈ మహాసభకు ముఖ్యవక్తగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు హాజరై ప్రసంగించారు. విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పిడిఎస్‌యూ విద్యార్థి సంఘం అని కొనియాడారు. ప్రగతిశీల భావజాలం వ్యాప్తి జరగాలంటే పిడిఎస్‌యూ లాంటి విప్లవ విద్యార్థి సంఘం చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. గత 50 సంవత్సరాలుగా దేశంలోని పీడత, తడిత ప్రజల విద్యార్థుల భవిష్యతే ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యాబలోపేతం కావాలని, శాస్త్రీయ విద్యా సాధనకై, అందరికీ సమానమైన విద్యను అందించాలని అలుపెరుగని పోరు నిర్వహించిందన్నారు. ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ తీసుకొని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బలమైన విద్యార్థి ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు మాజీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు, పిడిఎస్‌యు జిల్లా నాయకులు పర్వాన్, ఎడవెల్లి అనిల్, సిద్ధు, సుభాష్ చంద్రబోస్, రాకేష్, సాయి, వినయ్, నవీన్, పవన్, శ్రీధర్, అఖిల్, రాము, విక్రమ్, వివిధ మండలాల విద్యార్థులు, ప్రతినిధులు హాజరయ్యారు.




## నేడు అమరవీరుల వర్ధంతి సభను జయప్రదం చేయండి

తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదన్న

**ప్రజాపక్షం/ములుగు :** నేడు ములుగులో జరగనున్న గోదావరి లోయ ప్రతిఘటనోద్యమ అమరవీరుల వర్ధంతి సభను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం(ఏఐకెఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదన్న పిలుపునిచ్చారు. శనివారం ములుగు సిపిఐ(ఎంఎల్) కార్యాలయంలో పల్లెబోయిన స్వామి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరి మరణం హిమాలయాలకంటే ఉన్నతమైనదని, తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కొల్లా వెంకయ్య, చంద్ర పుల్లారెడ్డి, పొట్ల రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య, తదితరులు ఈ కోవలోకి వస్తారని పేర్కొన్నారు. నిస్వార్థంగా సమాజంలో దోపిడి, పీడల పోవాలని, భూమి, భుక్తి దేశ విముక్తి కోసం, పీడిత, తాడిత ప్రజలకు అండగా ఉంటూ తుది శ్వాస వరకు పనిచేస్తూ గోదావరిలోయ ప్రతిఘటన పోరాటంలో ప్రాణాలర్పించిన సామ అంతిరెడ్డి, పూలక్క, కొండన్న, మధుసూదన్ రాజ్, మండ్ల సుబ్బారెడ్డి, వినోదన్న, దాట్ల వెంకట రామరాజు, ముత్తెబోయిన వెంకట్రామయ్య, దామోదర్(వనం నారాయణ) రామన్నగౌడ్, సోమాచారి, భూపతన్న, సురేష్, మధు, అశోక్, రంగయ్య, భూరెడ్డి కృష్ణారెడ్డి, సోయం కన్నయ్య, నరసయ్య, మురళి, అవిలి రంభక్క, బొమ్మిడి సమ్మయ్య(జనార్ధన్), చక్రపాణి, గౌరన్న, భారతక్క, తదితర గోదావరి లోయ ప్రతిఘటనోద్యమ అమరవీరులను స్మరిస్తూ సభ జరుపుతున్నట్లు తెలిపారు. అమరవీరుల వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ నరసింహ, పల్లెబోయిన స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్ల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వనరులపై కాంగ్రెస్ విధ్వంసం

బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు
గొట్టిముక్కుల సురేష్ రెడ్డి
మానేరు పరిరక్షణ సమితి జిల్లా
అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం,కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలాల మధ్య మానేరు నదిపై రూ.24 కోట్లతో నిర్మించిన గుంపులశంభునిపల్లి చెక్ డ్యామ్ ధ్వంసం కావడంపై జరుగుతున్న రాజకీయ ఆరోపణలను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మానుకోవాలని,దీనిపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలైన ప్రకృతి వనరుల విధ్వంస రచనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని,ముఖ్యంగా ఇసుక దోపిడీ మరింత పెరిగిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అక్రమ ఇసుకదందాకు వ్యతిరేకంగా ఎన్జీటీలో పోరాటం చేయగా,న్యాయస్థానం సంబంధిత అధికారులకు రూ.50 కోట్ల జరిమానా విధించిందని గుర్తు చేశారు. ఈ కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది.ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ తోడుదొంగలని,మానేరు పేరు చెప్పి రూ.కోట్లు కొల్లగొట్టారని విమర్శించారు.చెక్ డ్యామ్ కూలిపోవడంపై స్థానిక ఎన్నికల లబ్ధి కోసం నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు తప్ప రైతులకు మేలు చేసే ఆలోచన లేదన్నారు.చెక్ డ్యామ్‌కు నష్టం జరిగిందని ఇరిగేషన్ డీఈ నవంబర్ 22న జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో రూ.3 కోట్ల ఆస్తి నష్టంపై ఫిర్యాదు చేశారని సురేష్ రెడ్డి తెలిపారు. నవంబర్ 23న తీసిన ఫోటోలలో,చెక్ డ్యామ్ పక్కన జిలెటిన్ స్టిక్స్ పెట్టి పేల్చినట్లుగా స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆధారాలను చూపించారు. జిల్లా స్థాయి సాండ్ కమిటీ చైర్మన్ అయిన కలెక్టర్ పూర్తి బాధ్యులు అవుతారని హెచ్చరిస్తూ,రాజకీయాలకు అతీతంగా,ప్రజా ధనం వృథా కాకుండా,ఈ ప్రాంత రైతుల పక్షాన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయమై తాము జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం కూడా అందజేస్తున్నామని తెలిపారు.

## బాల్య వివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు మహిళా సా ధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బాల్య వివాహ నిర్మూలన చట్టంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా సాధికారత కేం ద్రం కోఆర్డినేటర్ దయ అరుణ జెండా స్పెషలిస్ట్ సుచరితబాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని ,బాల్య వివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కా ర్యక్రమంలో ఎంపీడీవో ఏం సురేష్, ఎంపీవో పవన్ కుమార్, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

జగిత్యాల అదనపు కలెక్టర్ (రెవె న్యూ)
బి.ఎస్. లత



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు రాగానే వేగవంతంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తెలిపారు.జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీ పూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంను, వెల్గటూర్ మండలంలో శ్రీనిధి, కృష్ణ రైస్ మిల్లులను, గొల్లపల్లి మండలంలోని సూర్య రైస్ మిల్లును జగిత్యాల అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత శనివారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నాణ్యత ప్రమాణాల ప్రకారం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకం ధాన్యం 17 శాతం తేమ ఉన్నా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సెంటర్ నిర్వహకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు. రికార్డులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు వరదన్, అరుణ్ కుమార్, క్లస్టర్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మన అందరి బాధ్యత

ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని పెద్దపెల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ అన్నారు. శనివారం రోజున జమాత్ఎఇస్లామీ హింద్, పెదపల్లి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఔరోబిందోస్ కాకతీయ, రైజింగ్ సన్, లక్ష్ ఐడియల్, ఫరాన్ మోడల్ స్కూల్‌తో పాటు క్రెసెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విద్యార్థులకు రోడ్లపై జాగ్రత్తగా నడుచుకోవడం బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించడం ఎంత ముఖ్యమో తెలియజేశారు.ఈ సందర్భంగా అబ్దుల్ హై జావెద్, జిల్లా అధ్యక్షులు ఎం.ఎ. మోయిద్‌లు మాట్లాడుతూ చిన్ననాటి నుండే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని ప్రతి విద్యార్థి ట్రాఫిక్ పాటించేలా తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోయూనిట్ అధ్యక్షులు షోయబ్ ఉల్లా ఖాన్, ఎస్ ఐ ఓ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముజైఫ్ ఉద్దిన్, యూనిట్ అధ్యక్షులు సయ్యద్ మతీనుద్దిన్, పాల్గొన్నారు.

## కల్వచర్లలో డా.శరణ్య యాదవ్ ప్రత్యేకంగా నామినేషన్



**ప్రజాపక్షం/రామగిరి:** కల్వచర్లలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న డాక్టర్ శరణ్య యాదవ్ నేడు తమ నామినేషన్ పత్రాలను ఇందిరమ్మ చీరలోనే వేసిన విషయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళా సాధికారత ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని వ్యక్తపరిచే సంకేతాత్మక చర్యగా ఇది పరిగణించబడుతోంది. గ్రామస్థులు, స్థానిక నాయకులు, అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై డాక్టర్ శరణ్యయాదవ్‌కు తమ మద్దతును ప్రకటించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ పరిణామం గ్రామ రాజకీయాలను మరింత ఉత్సాహభరితంగా మార్చింది.

## జెడ్‌పి సిఇఒగా గోవింద్ చేసిన సేవలు మరువలేనివి

(మొదటి పేజీ తరువాయి)

కల్పన అధికారిగా కూడా ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు.ఆ వివిధ శాఖల్లో వివిధ హోదాల్లో మచ్చ లేకుండా తన ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని అన్నారు.నూతనంగా ఉద్యోగంలోకి చేరిన ఉద్యోగులు ఆయననను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం జీవితం మొత్తం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాక్షించారు.ఉద్యోగ విరమణ అనంతరం అవసమైనపుడు ఉద్యోగులకు తన సలహాలు అందివ్వాలని తెలిపారు.పలువురు జిల్లా అధికారులు మాట్లాడుతూ,జెడ్పీ సీఈవో గోవింద్ పదవీ విరమణ చేయడం అన్ని శాఖల ఉద్యోగులందరికీ తీరని లోటు అని అన్నారు. ఉద్యోగ నిర్వహణలో ఎంతో అనుభవం కలిగి ఉండి, ఉద్యోగులందరికీ ఎన్నో విలువైన సలహాలు సూచనలు అందించారని వివరించారు. అనంతరం జెడ్పీ సీఈవో గోవింద్ మాట్లాడుతూ,తన ఉద్యోగ జీవితంలోని అనుభవాలను పంచుకున్నారు. సర్వీసులో సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కలెక్టర్,అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా తన సూచనలు అధికారులకు అందిస్తానని అన్నారు.ఆ తర్వాత జెడ్పీ సీఈవో గోవింద్ దంపతులను జిల్లా కలెక్టర్,అధికారులు, కుటుంబ సభ్యులు పూల మొక్కలను అందించి, శాలువాలతో సన్మానించారు. అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,ఆర్డీవో రత్నకళ్యాణి,సిపిఓ జీవరత్నం,జెడ్పీ సీఈవో కుటుంబ సభ్యులు,అన్ని శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సిబ్బంది కొరతతో ఇబ్బందులు

అలంకారప్రాయంగా పశు వైద్యశాల
వైద్య సేవలు లేక ఇబ్బందులు పడుతున్న
పశువుల పెంపకదారులు





**ప్రజాపక్షం/శంకరపట్నం:** మూగజీవులు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తీవ ఇబ్బందులు పడుతున్నామని స్థానికంగా ప్రభుత్వ పశు వైద్యశాలలు ఉన్న వైద్య సేవలు మాత్రం అందని ద్రాక్షగా ఉన్నాయని మండలంలోని పాడి పశు పెంపకదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో కేశవపట్నం,మొలంగూర్ గ్రామాల్లో పశు వైద్యశాలలున్న సరిపడే సిబ్బంది లేకపోవడంతో పశు పెంపకదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేశవపట్నం పశు వైద్యశాలలో వైద్యధికారి,కాంపౌండర్,ఎరడపల్లిలో అటెండర్,మొలంగూర్‌లో కాంపౌండర్,అటేండర్,మెట్‌పల్లిలో కాంపౌండర్ తదితర సిబ్బంది లేకపోవడంతో ప్రస్తుతం ఉన్న సిబ్బందితో సకాలంలో సరియైన వైద్య సేవలు అందక మూగ జీవులు వ్యాధుల బారిన పడుతున్న పట్టించుకునే నాధుడే లేడని పాడి పశువుల పెంపకదారులు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పశు వైద్యశాలలకు సరిపడా సిబ్బందిని నియమించి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల పాడి పశు పెంపకదారులు కోరుతున్నారు.

## కెసిఆర్ అమరణ దీక్షతో ఢిల్లీని వణికించిన రోజు!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** కేసీఆర్ అమరణ దీక్ష చేపట్టి దిల్లీని వణికించారని, ఆయన చేపట్టిన దీక్షా దివస్‌తోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆయన నివాళులర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచారు. బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, గాదం విజయ, జనగామ కవిత, సరోజిని, బాదె అంజలి, చెలకలపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బుర్రి వెంకటేష్, దొమ్మేటి వాసు, జక్కుల తిరుపతి, నారాయణదాసు మారుతి, నీరటి శ్రీనివాస్, కోడి రామకృష్ణ, కిరణ్‌జీ, చింటూ, యాసర్ల తిమోతి, ఓదేలు, ఆవునూరి వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు నిత్య ప్రజా చైతన్యం




**ప్రజాపక్షం/గోదావరిఖని :** ప్రజలు చట్టపరమైన నియమాలను పాటించినపుడే నేరాల నియంత్రణకు అవకాశం ఏర్పడుతుందని, ఇందుకుగాను పోలీసు కళాబృందంచే నిత్య చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు గోదావరిఖని ఒకటో పట్టణ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శనివారం రాత్రి గోదావరిఖని విఠల్‌నగర్‌లో పోలీసు కళాబృందంచే సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలు, చెడు వ్యసనాలు వంటి అంశాలపై కళాకారులు నాటకరూపంలో ప్రదర్శనలు ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పించారు. సీసీ కెమారాల ఏర్పాటుతో స్వీయ రక్షణ ఏలా పొందవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. అనూష, సిబ్బంది పాల్గొన్నారు.